జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 25-06-2024 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 54 పేజీలు: 4 వెల : రూ.7



# దొంగ.. దొంగ

* రెచ్చిపోతున్న అగంతకులు * పోలీసులకు సవాల్ విసురుతున్న గొంగలు * టెక్కలిలో వరుస చోరీలు బెంబేలెత్తిపోతున్న టెక్కలివాసులు * రాత్రి నిఘా ఊసే లేదు * పోలీసుల వైఫల్యంపై ప్రజల్లో ఆందోళన

**టెక్కలి, జూన్ 24 (వార్త):** నియోజకవర్గ కేంద్రమైన టెక్కలిలో ఇటీవల దొంగతనాలు పెరగడంతో టెక్కలి ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురవుతున్నారు. డివిజన్, నియోజకవర్గ కేంద్రమైన టెక్కలిలో డివిజన్ స్థాయి పోలీస్ అధికారి ఉన్నప్పటికీ గస్తీ మాత్రం అంతంతమాత్రంగా ఉందని విమర్శలు వినబడుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా ఇటీవల జరుగుతున్న వరుస దొంగతనాలే నిదర్శమని చెప్పవచ్చు. టెక్కలిలో పోలీసులకు దొంగలు సవాల్ విసురుతున్నారు. పగలు, రాత్రి తేడాలేకుండా దొంగతనాలకు పాల్పడుతున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు పోలీస్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయాల అధికారులు టెక్కలిలో ఉన్నప్పటికీ దుండగులు యథేచ్ఛగా ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నగదు, బంగారం, బైక్‌లు, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురౌతున్నాయి. టెక్కలిలో నిత్యం ఏదోఒక చోట్ల దొంగతనాలు జరుగుతున్నానే ఉన్నాయి. ఇటీవల టెక్కలిలోని ఒక బంగారం షాపులోకి వచ్చిన కొందరు యువకులు బంగారం గొలుసులు చోరీ చేసి కారులో పరారీ అయ్యారు. రెండు రోజుల క్రితం స్థానిక వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ సీఆర్పీఎఫ్ జవాన్ ఇంట్లో చోరీ జరిగింది. తాజాగా వంశధార కాలనీలో ఒక బ్యాంకు ఉద్యోగి ఇంట్లో దొంగలు పడ్డారు. ఈ విషయాన్ని స్థానికులు సోమవారం గుర్తించి టెక్కలి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రాత్రయితే చాలు టెక్కలి పట్టణవాసులు హడలిపోతున్నారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లేందుకు వణికిపోతున్నారు. గతంలో పట్టణంలో ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే అవి పనిచేస్తున్నాయో లేవో పర్యవేక్షించిన నాథుడే లేడు. రాత్రిపూట పోలీసులు గస్తీ కాసేవారు. ప్రస్తుతం కేవలం బీట్‌లకే పరిమితమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి టెక్కలిలో దొంగతనాలు అరికట్టి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సివుంది.

## గుడి హుండీ చోరీ

**పొందూరు:** తండ్యాం పంచాయతీ తండ్యాంమెట్ట కాలనీలోని దుర్గగుడిలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు గుడిలోఉన్న హుండీని తీసుకువెళ్లి దానిలో నగదును దొంగిలించారు. హుండీలో సుమారు రూ.30 వేలు వరకు ఉంటుందని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. ఆ హుండీని సమీపంలో ఉన్న పొలాల్లో విడిచిపెట్టారు. కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు దుర్గగుడిని పరిశీలించి కేసు నమోదుచేశారు.

# భర్తను కడతేర్చిన భార్య

* కుప్పిలిలో దారుణం * పోలీసులకు లొంగిపోయిన నిందితురాలు



**శ్రీకాకుళం క్రైం, జూన్ 24 (వార్త):** ఎచ్చెర్ల మండలం కుప్పిలిలో భర్తను భార్య హత్య చేసిన సంఘటన కలకలం రేపింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ సంఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎచ్చెర్ల మండలం కుప్పిలిలో నివాసం ఉంటున్న కొంద్ర కుప్పయ్య (55)ను భార్య హరమ్మ హత్య చేసింది. ఇంటి మేడపై కుప్పయ్య నిద్రిస్తుండగా కత్తితో ఆతనిని తీవ్రంగా గాయపరచి ఆమె కడతేర్చింది. తర్వాత నేరుగా ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి జరిగిన విషయాన్ని చెప్పి హరమ్మ లొంగిపోయింది. గతంలో కుప్పయ్య భార్య హరమ్మను వేధించాడు. కన్నకొడుకు తాతారావుపై దాడి చేసి హతమార్చాడు.



ఆతడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రెండవ కుమారుడుపై దాడి చేశాడు. అప్పట్లో ఈ సంఘటన సంచలనం రేకెత్తించగా పోలీసులు కుప్పయ్యను అరెస్ట్ చేసి జైలుకి పంపించారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత కుప్పయ్య కుప్పిలి వెళ్లకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పనులు చేసుకుంటూ జీవనం సాగించాడు. ఇటీవల కుప్పిలిలో అసిరితల్లి అమ్మవారి పండుగ మహొత్సవాలకు తిరిగి ఇంటికి వచ్చాడు. గతంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో భర్త ప్రవర్తనపై భార్య హరమ్మ భయాందోళనకు గురైంది. ఆదివారం మేడపై నిద్రిస్తుండగా భార్య హరమ్మ కత్తి భర్తను కడతేర్చింది. సోమవారం ఆమె ఎచ్చెర్ల పోలీసులకు లొంగిపోయింది. సమాచారం తెలుసుకున్న ఎచ్చెర్ల సిఐ రామచంద్రరావు, ఎస్ఐ చిరంజీవులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ రెడ్డి.. డాన్ కన్నా ప్రమాదకరం

* తక్షణం అతని దోపిడీపై విచారణ చేపట్టాలి * గౌరవ సభను అగౌరపవచ్చారు * తప్పు చేసిన అధికారులను వదలం * ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**శ్రీకాకుళం, జూన్ 24 (నేడు న్యూస్):** జగన్‌రెడ్డి అండర్ వరల్డ్ డాన్ కంటే ప్రమాదకారి అని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మాజీ సీఎం జగన్‌రెడ్డి దోపిడీపై తక్షణమే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం శ్రీకాకుళంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. అక్రమ ప్యాలెస్‌ల నిర్మాణంపై ప్రజలకు ముందుగానే తెలిసి ఉంటే 11 సీట్లు కూడా దక్కేవి కావన్నారు. ప్రజలు జగన్ పాలనను తిరస్క రించినా సరే ఓటమిని అంగీకరించలేని మనస్తత్వం జగన్‌రెడ్డిదని విమర్శించారు. వైసీపీ నేతలు జగన్‌రెడ్డిని పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తొలగించి వేరొకరిని నియమించుకోకపోతే ఇక పార్టీ తలుపులు మూసుకోవాల్సిందేనని తెలిపారు. స్పీకర్ ప్రమాణ స్వీకారోత్సవానికి కూడా హాజరుకాకుండా సభను అగౌరవపరి చాడని దుయ్యబట్టారు. ప్రజలను కేవలం ఒక్క సెంటు



స్థలంలో ఇల్లు నిర్మించు కుని నివసించాలని ఆదేశించిన జగన్‌రెడ్డి బాత్‌రూమ్ మాత్రం కనీసం ఒక్క సెంటు తక్కువ కాకుండా నిర్మించారన్నారు. తప్పు చేసిన అధికారులపై కూడా శాఖాపరమైన విచారణ చేపట్టాలని కోరారు. మాజీ మంత్రి సీదిరి వైసీపీ కార్యాలయాల గురించి మాట్లాడుతున్నాడు కానీ అభివృద్ధి కోసం మాట్లాడడం లేదని, కనీసం పది కిలోమీటర్ల రోడ్లు కూడా వేయలేని అసమర్థ పాలన మాజీ మంత్రికి కనిపించడం లేదా అని కూన రవి కుమార్ నిలదీశారు. వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోయినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మేకలపై విష ప్రయోగం



**టెక్కలి, జూన్ 24 (వార్త):** తిర్లంగి పంచాయతీ బుడ్డ అప్పన్నకు చెందిన 36 మేకలు, మేకపిల్లల అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. ఈ మేకలు మృతి వెనక విష ప్రయోగం జరిగిందని బాధితుడు అప్పన్న అనుమానం వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ దవళ రామచంద్ర రావు, శ్రీకాకుళం జిల్లా యాదవ సాధికార కన్వీనర్ ఇప్పిలి జగదీశ్వరరావు యాదవ్, ఆవల శ్రీరాములు, బొల్ల యోగి రమణ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మేకల మృతికి గల కారణాలపై ఆరా తీశారు. బుడ్డ అప్పన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే అస్వస్థతకు చేరిన మేకలకు వెటర్నరీ సిబ్బంది వైద్యం అందించారు.

# ఈ ఖరీఫ్‌లో శివారుకు సాగునీరు

*** వారం రోజుల్లో కాలువల్లో పూడికతీత పూర్తికావాలి * జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్**

*** ఎమ్మెల్యే శిరీషతో కలిసి కాలువ పనుల పరిశీలన**



**పలాస, జూన్24 (వార్త):** వంశధార కాలువ నుంచి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో శివారు ప్రాంతాలకు ముందుగా సాగునీరు రైతులకు అందిస్తామని జిల్లా కలెక్టర్ మునజీర్ జిలాని నమూన్ అన్నారు. సోమవారం వలాస ఎమ్మెల్యే గౌతు శిరీషాతో కలిసి టెక్కలిపట్నంలో వంశధార కాలువ జంగిల్ క్లియరెన్స్ వనులను ఆయన వరిశీలించారు. ఈ సందర్భంగా పలాస ఎమ్మెల్యే శిరీషా జిల్లా కలెక్టర్‌కు వంశధార కాలువ వరిస్థితిని వివరించారు. గత నాలుగేళ్లుగా వంశధార కాలువలో కనీసం వూడికతీత, జంగిల్ క్లియరెన్స్ వంటి వనులు కూడా చేపట్టకపోవడంతో పలాస నియోజకవర్గంలో ఉన్న శివారు భూములకు నాలుగేళ్లు పాటు చుక్కనీరు అందించలేని దుస్థితికి చేరుకుందని, దీనివల్ల రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ ఏడాది ఎట్టి పరిస్థితుల్లోనైనా శివారు భూములకు నీరు అందించాలని ఉద్దేశంతో ఇటీవల వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు తాను కాలువ వనులు వరిశీలించి యుద్ధ ప్రాతివదికన వూడికతీత, జంగిల్ క్లియరెన్స్ వనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించామన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వనులు శరవేగంగా వూర్తి అయ్యే విధంగా అధికారులకు ఆదేశించాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. షట్టర్లు మరమ్మతులకు, వంశధార వనులకు నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ జిలాని మాట్లాడుతూ వూడికతీత, జంగిల్ క్లియరెన్సు వనులు వారం రోజుల్లో వూర్తి చేయాలని వంశధార అధికారులకు ఆదేశించామని, ఈ ఏడాది శివారు భూములకు నీరు అందించేందుకు ప్రాధాన్యత కల్పించి ముందుగా వలాస నియోజకవర్గం శివారు భూములకు నీరు అందించిన తరువాతే మిగిలిన ప్రాంతాలకు వంశధార నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా నిధులు కూడా సకాలంలో విడుదల చేయడం జరుగుతుందన్నారు. వారి వెంట వంశధార ఎస్ఇ. రాంబాబు, ఈఈ శేఖర్, డీఈ శ్రీకాంత్, ఆర్డీవో భరత్ నాయక్, పలాస తహశీల్దార్ వి.ఎస్.ఎస్.ఎన్.మూర్తి, ఎంపీడీవో ఎం.వైకుంఠరావు, నీటి సంఘం మాజీ చైర్మన్ ముల్లా బాలకృష్ణ, పి.విఠల్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



### సాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు

**టెక్కలి, జూన్ 24 (వార్త):** రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు సోమవారం టెక్కలి నియోజకవర్గంలో వంశధార కాలువ పనులను పరిశీలించారు. నందిగాం మండలంలోని కణితివూరు గ్రామంలో వంశధాక కాలువను పరిశీలించారు. కాలువల్లో జంగిల్ క్లియరెన్స్ చేస్తామన్నారు. ఆయన వెంట వంశధార అధికారులు ఎన్.శేఖర్‌తో నందిగాం మండల రైతు ఉపసంఘం అధ్యక్షుడు కవిటీ విశ్వనాథం, అన్నెపు జనార్ధన, పుచ్చకాయల నాగరాజు, పాలవలస లక్ష్మణరావు ఉన్నారు.



### మృతుడి కుటుంబ సభ్యులకు సనపల పరామర్శ

**బూర్జ, జూన్24(వార్త):** అయ్యవారిపేట గ్రామానికి చెందిన చోడవరపు సత్యనారాయణ ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ప్రభుత్వపరంగా సాయం అందేలా తమవంతు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట ఆమదాలవలస నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లఖినేని సాయిరాం, బూర్జ మండలం ఎస్సీ విభాగం అధ్యక్షుడు జి.అప్పారావు, రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి బొత్స వెంకటరమణ ఉన్నారు.

### గిరిజనుల సమస్యలు పరిష్కరించండి



**మందస, జూన్24 (వార్త):** మందస మండలంలోని గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి వికాస్ పరిషత్ అధ్యక్షుడు సవర్ జగన్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గౌతు శిరీషకు ఒక వినతిపత్రం అందించారు. గిరిజన పంచాయతీల్లో గిరిజనుల సాగులో నున్న భూములకు రక్షణ కరువయ్యి అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. మండలంలో గిరిజనులు సాగులో ఉన్న సుమారు 100 ఎకరాల పై బడి భూములు ఆక్రమణలకు గురయ్యాయని వాటిని సర్వే చేసి గిరిజనులకు అందివ్వాలని కోరారు. అలాగే గిరిజన భవన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దండాసి, కుమారస్వామి, రాజు, దేవేంద్ర, పాపారావు ఉన్నారు.

### పంచ సూత్రాలు పాటించాలి



**మందస, జూన్24 (వార్త):** మందస మండలం సువర్ణపురం గ్రామైక్య సంఘ సమావేశం లో సోమవారం ఏపీఎం ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి సభ్యురాలు తీసుకున్న సీఐఎఫ్, స్త్రీనిధి, బ్యాంకులింకేజ్ రుణాలను సక్రమంగా రికవరీలు చెల్లించాలని, ప్రతి చినసంఘం నెలకు రెండు సార్లు మీటింగులు పెట్టుకోవాలని, చిన్న సంఘాలు పంచసూత్రాలు పాటించాలని ఏపీఎం గారు తెలిపారు ఈ కార్యక్రమం లో ఏపీఎం గొడబ ప్రసాదరావు, వీవోఏ అను, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

### నీట్ లీకేజీపై సమగ్ర విచారణ చేయాలి



**టెక్కలి, జూన్ 24 (వార్త):** దేశ వ్యాప్తంగా మే 4 జరిగిన వైద్య విద్య పరీక్ష (నీట్) రద్దు చేసి, లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని నిరుద్యోగ పోరాట సమితి డిమాండ్ చేసింది ఈ మేరకు సోమవారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సంఘటనపై పూర్తిస్థాయి జరిపి దోషులను శిక్షించాలని, తిరిగి 24 లక్షల మంది విద్యార్థుల మనోవేదన అర్థం చేసుకుని నీట్ పరీక్ష నిర్వహించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం, జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూరకుల యాదవ్ ఉన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించండి

*** ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు భీమారావు**

*** తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**




**మందస, జూన్ 24 (వార్త):** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మందస తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా జరిగింది. వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది గత రెండు మూడేళ్లగా సరైన వర్షపాతం లేకపోవడం వల్ల రైతాంగం పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయి ఉన్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది రైతులకు అవసరమైనటువంటి ఎరువులు పురుగుమందులు విత్తనాలు సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐకెఎమ్ఎస్) రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా మందస మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు మాట్లాడుతూ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులకు అవసరమైనటువంటి అన్ని రకాల ఎరువులు, పురుగుమందులు విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం 600 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రుణాలను ఇవ్వాలని కోరారు. అనంతరం మందస తాసిల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దాలయ్య, వల్లభరావు, గంగయ్య, మురళీ, వెంకటరావు పాల్గొన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్ కుమార్, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, సిఐటియు నాయకులు నెయ్యల గణపతి సంఘీభావం ప్రకటించారు.

## బాధ్యతాయుతంగా పని చేయండి

**మందస, జూన్24(వార్త):** అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. మందస మండల కేంద్రంలో పబ్లిక్ గ్రీవెన్స్లో పాల్గొన్న శిరీషా మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిలా కాకుండా స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. అధికారం ఉందని అర్హుల పథకాలను తీసివేసి, అర్హతలేని వారికి పథకాలను అందజేశారన్నారు. ఎవరి పెన్షన్ తొలగించారో సాక్ష్యాధారాలతో సహా చెబుతామన్నారు. ఈ విషయంలో ఎవరికీ భయపడే ప్రసక్తేలేదన్నారు. అధికారులు వారి విధులను స్వేచ్ఛగా నిర్వహించడానికి స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదన్నారు. గత ఐదేళ్లుగా ఎక్కడలేని ఇబ్బందులు మందసలోనే జరిగాయన్నారు. కొండలు, గుట్టలు మింగేస్తున్నప్పటికీ, అధికారులను కనీసం అటువైపు వెళ్లడానికి కూడా స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. అర్హత లేకుండా పథకాలను పొందుతున్న వారి వివరాలను పత్రికల ద్వారా వివరించి మరీ తొలగించడం జరుగుతుందన్నారు. ప్రతీ సోమవారం జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## డీజీపురం విద్యార్థులకు అభినందన

**సంతబొమ్మాళి, జూన్ 24 (వార్త):** మండలంలో డిజిపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎస్ఈఎంఎస్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జోనల్ స్థాయి ర్యాంకులు పొందారు. ఈ మేరకు పురస్కారం అందుకున్న విద్యార్థులు ఎ.కీర్తన, ఐ.దీపిక, బి.కామేశ్వరరావు, బి.ఆకాంక్ష, ఎస్.కీర్తన, డి.నవమనోజ్ఞలను జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు సోమవారం సత్కరించి అభినందించారు.

# వలంటీర్ల వర్రీ

*** ప్రశ్నార్థకంగా మారిన భవిష్యత్ * మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని వేడుకోలు * టీడీపీ నేతల చుట్టూ ప్రదక్షిణలు * ఎన్నికల ముందు రాజీనామా చేసిన 8,784 వలంటీర్లు**

**హిరమండలం, జూన్ 24 (వార్త):** జిల్లాలో సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషించిన పలువురి వాలంటీర్ల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికలకు మునుపు దాదాపు 8,874 మంది వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేశారు. ప్రభుత్వం మారటంతో వారంతా లబో దిబోమంటున్నారు. వైసీపి నేతలు తమతో బలవంతంగా రాజీనామా చేయించారని, తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని జిల్లా నేతలకు విన్నవిం చుకుంటున్నారు. ఎన్నికల ముందు వైసీపి నేతల మాయ మాటలు విని రాజీనామాలు చేసిన వలంటీర్లు ఇప్పుడు మదనపడుతున్నారు. తమను బెదిరించి రాజీనామాలు చేయించారని, తమను ఆదుకోవాలంటూ గగ్గోలు పెడుతున్నారు. ఒకప్పుడు వైసీపి కార్యకర్తల్లా వ్యవహరించిన వలంటీర్లు కూటమి ప్రభుత్వం పెంచనున్న గౌరవ వేతనంపై ఆశతో మళ్లీ అవకాశం కల్పించాలంటూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. వైసీపి ప్రభుత్వం తెచ్చిన వలంటీర్ల వ్యవస్థలో సమూల మార్పులు చేయాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం విధుల్లో ఉన్న వలంటీర్ల పరిధిని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. వీరికి వేతనం రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామని సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. ఈ మేరకు వారి పరిధిని పెంచనున్నట్లు తెలిసింది. ఎన్నికల ముందు జిల్లాలో 8,784 మంది తమ సర్వీసులకు రాజీనామా చేసారు.వీరి స్థానంలో మూడు నెలలుగా ఎవర్నీ నియమించలేదు. ఎన్నికల అనంతరం ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం ఈ వ్యవస్థ కొనసాగిస్తామని చెబుతున్నా... పలు మార్పులు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నారు. జిల్లాలో 8,784 మంది తాము వైసీపి నేతల ఆదేశం మేరకు ఆవేశంలో రాజీనామా చేసామని,తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని జిల్లా నేతలను వేడుకుంటున్నారు. అయితే రాజీనామా చేసిన వారిని ఉపేక్షించేది లేదని, సర్వీసులో ఉన్నవారిని కొనసాగిస్తామని నేతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో జూలై ఒకటో తేది నుంచి వలంటీర్ల ద్వారా తిరిగి లబ్ధిదారులకు సామాజిక ఫించన్లు ఇంటింటికి పంపిణీ చేయాలని యోచిస్తున్నారు. ఇందుకోసం ప్రస్తుతం విధుల్లో ఉన్నవారి ద్వారానే పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు

### కొత్త నియామకాలపై మార్గదర్శకాలు...

వార్డు సచివాలయాల పరిధిలో జిల్లాలో 8,784 రాజీనామా చేయటంతో



పలువురు వలంటీర్లు మాత్రం వైసీపి నాయకుల మాటలు పెడ చెవిన పెట్టి రాజీనామా చేయలేదు.వలంటీర్ల కొత్త నియమకాలపై త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తారని ఈలోగా ప్రస్తుతం ఉన్న వాలంటీర్ల పరిధి పెంచుతారని అధికార వర్గాలు తెలిపాయి.అంతే కాక వాలంటీర్లకు ప్రస్తుతం ఉన్న పదోతరగతి విద్యార్హతను ఇంటర్‌కు, వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 42 ఏళ్లకు మార్చాలని యోచిస్తున్నట్లు తెలిసింది.అంతే కాక ప్రస్తుతం గ్రామాల్లో 50 ఇళ్లకు ఒకరు, పట్టణాలు, నగరాల్లో వంద ఇళ్లకు ఒకరు చొప్పున వాలంటీర్లు ఉన్నారు.గ్రామాల్లోను వంద ఇళ్లకు ఒకరిని నియమించాలని, పట్టణాల్లో ఈ సంఖ్యను 200 ఇళ్లకు ఒకరిని నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఒత్తిడితో రాజీనామా చేసిన 8,784 తాము తొందరపడినష్టపోయామని ఆవేదనతో ఉన్నారు.ఏప్రిల్ ఒకటో తేదిన ఫించన్లను వాలంటీర్ల ద్వారా ఇవ్వరాదని ఎన్నికల కమిషన్ నిర్ణయించడంతో వైసీపి నాయకులు వీరి చేత రాజీనామా చేయించారనే విమర్శలు వచ్చాయి. ఎన్నికల విధుల్లో పాల్గోనాలంటే వాలంటీర్లు కొనసాగరాదని ఎన్నికల కమీషన్ స్పష్టం చేయడంతో వేలాది మంది చేత రాజీనామా చేయించారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని,మిమ్మల్ని తిరిగి సర్వీసులో కొనసాగిస్తామని వైసీపి నాయకుల మాటలు నమ్మి తాము నష్టపోయామని రాజీనామా చేసిన వలంటీర్లు వాపోతున్నారు.

### మనోవేదనలో వలంటీర్లు..

రాజీనామా చేసిన వలంటీర్లు వేదనకు గురౌతున్నారు. ప్రభుత్వం మారిపోవడంతో భవిష్యత్ ప్రశ్నార్థకమైందంటూ లబోదిబోమంటున్నారు. మళ్లీ విధుల్లోకి తీసుకోవాలంటూ వేడుకుంటున్నారు. జిల్లాలో ఎన్నికైన శాసనసభ్యులను కలసి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. వైసీపి నాయకులు ఒత్తిళ్లతోనే రాజీనామా చేశామంటూ చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటే తప్పరాజీనామా చేసిన వలంటీర్లను తిరిగి తీసుకునే పరిస్థితి లేదు.ఇదే విషయాన్ని జిల్లా ప్రజా ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు వలంటీర్లను విధులకు దూరంగా ఉంచారు.అయితే దానిని వైసీపి తన రాజకీయాలకు వాడకుంది.తెలుగుదేశం,కూటమి వల్లే వలంటీర్లు విధులకు దూరంగా ఉండాల్సి వచ్చిందని వైసీపి ఎదురుదాడికి దిగింది.కొంతమంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా బాట పట్టారు. నేరుగా వైసీపి ఎంఎల్ఏల వద్దకు వెళ్లి రాజీనామా పత్రాలను సమర్పించారు.అప్పటి ఎంఎల్ఏలు సూచనలు మేరకు మున్సిపల్ కమీషనర్లు,ఎంపీడీఓలకు రాజీనామా పత్రాలు అందజేసారు.వైసీపి నాయకులు మిగిలిన వలంటీర్లపై ఒత్తిడి తెచ్చారు.ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ వలంటీర్లపై ఒత్తిడి పెరిగింది.వార్డు ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, గ్రామ నాయకుల అంతా వలంటీర్లను రాజీనామా చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో లేని వలంటీర్లకు ఫోన్‌లు చేసి మరీ హెచ్చరికలు జారీ చేశారు. రాజీనామా చేసిన వారిని మాత్రమే మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని, లేని వారిని తప్పిస్తామంటూ పదే పదే వైసీపి నేతలు చెప్పుకొచ్చారు. వలంటీర్లను నమ్ముకుని కార్యకర్తలను విస్మరించిన వైసీపీ నాయకులకు గుణపాఠం అయ్యింది. వైసీపి నేతలు మాటలు నమ్మి రాజీనామాలు చేసిన వలంటీర్లు నేడు వీధిన పడ్డారు. జూలై నెలకు సంబంధించిన ఫించన్లను సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. మరి వలంటీర్ల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.



## పశు సంవర్ధక శాఖకు జీవం పోయండి

**టెక్కలి, జూన్24 (వార్త):** వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిపోయిన పశుసంవర్ధక శాఖను జీవం పోసి బతికించాలని నిరుద్యోగ పట్టభద్రులు రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడుకు వినతి పత్రం అందజేశారు. పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును నిరుద్యోగ పశువైద్య పట్టభద్రులు విజయవాడ కరెన్సీ నగర్‌లో మంత్రి నివాసం వద్ద కలిశారు. 2018 తెలుగుదేశం హయంలో పశువైద్య పట్టభద్రులు నియామకం తరువాత నేటి వరకు ఒక్క పట్టభద్ర పశువైద్యుని నియామకం కూడా జరగలేదని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1217 ఆర్ఎల్‌యూలను పశువైద్యశాలలుగా ఉన్నతీకరించి పశువైద్యుల నియామకం చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి అచ్చం నాయుడు స్పందిస్తూ శాఖల వారీగా సమీక్ష జరిపి ప్రతి శాఖను మళ్లీ పూర్వ వైభవం తెచ్చేలా ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పథకాలలో ప్రభుత్వ విధి నిర్వహణలో పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని భరోసా ఇచ్చారు

## లోవోల్టేజ్ సమస్య పరిష్కరించండి

**పలాస, జూన్ 24 (వార్త):** పలాస మున్సిపాలిటీ 29వ వార్డువాసులు గత ఐదు సంవత్సరాలుగా లోఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తక్ష ణం సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ జోగ త్రివేణి మల్లి సంబంధిత అధి కారులకు వినతిపత్రం అందజేశారు. లోవోల్టేజీ సమస్యను అధిగమిం చాలన్నారు.



## పంచాయతీల్లో పారిశుధ్య పనులు



**సంతబొమ్మాళి, జూన్ 24(వార్త):** మర్రిపాడు గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రమంలో బాగంగా సోమవారం అన్ని వీధుల్లోని కాలువల్లో పూడికలు తీయించి, ముళ్ల పొదలు తొలగించారు. పంచాయతీ సర్పంచ్ అట్టాడ కల్పన రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ పర్యవేక్షణ చేపట్టారు. నౌపడ పంచాయతీ సిబ్బంది ఆయా పంచాయతీల్లోని పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులపై దృష్టిసారించి తరచూ పనులు చేపట్టాలని డిఎల్పిఓ ఐ.వి రమణ ఆదేశించారు. నౌపడ పంపు హౌస్‌ను పరిశీలించి క్లోరినేషన్ చేయించారు. అనంతరం ఇజ్జువరం పంచాయతీలో కాలువలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చింత శ్రీను,రవికుమార్ , ఉమాపతి, ఇంజనీరింగ్ అధికారులు తారకేశ్వరరావు, అనంత్, ఖాన్, బిల్ కలెక్టర్ రంజిత్, వాటర్ బాయ్ శేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల వివరాలు ఇవ్వండి

**పలాస జూన్ 24(వార్త):** పలాస నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల వివరాలతో పాటు ఆక్రమణలకు గురైన భూముల వివరాలను అంద జేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రెవెన్యూ అధికారులు ఆదేశించారు. సోమవారం పలాసలోని ఎమ్మెల్యే కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాశీబుగ్గ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్వాసితులు ఎంతమందికి నష్టపరిహారం ఇచ్చారు. ఇంకెంతమందికి ఇవ్వాలి, ఇళ్ల పట్టాలు ఎవరికిచ్చారు అన్న వివరాలను ఇవ్వాలన్నారు. భూములు కబ్జా చేసిన వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. సమావేశంలో ఆర్డీవో భరత్ కుమార్, తహశీల్దార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




# జీవో 117ను రద్దు చేయండి

*** 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలి * ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ**

**మందస, జూన్ 24 (వార్త):** గత ప్రభుత్వ హయాంలో విలీనం చేయబడిన 3,4,5 తరగతులను యధావిధిగా కొనసాగించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ నూతన ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మందస మండలం హరిపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఏపిటిఎఫ్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఇంతకు ముందు ఇచ్చిన హామీ మేరకు 117 జీ.ఓని రద్దు చేయాలని కోరారు. అనంతరం జరిగిన విద్యా సదస్సులో 'విద్యారంగం- కొత్త ప్రభుత్వం, కొత్త ఆశలు' అనే అంశంపై ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి మాట్లాడుతూ నేడు ఉపా ధ్యాయులు పాఠశాలలో స్వేచ్ఛగా పని చేసే పరిస్థితి లేదని, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలని, యాప్ భారం తగ్గించాలని కోరారు. అపరి ష్కృతంగా ఉన్న ఉపాధ్యాయులు సమస్యలు అన్నింటిని ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. పాఠశాలలో సమాంతరంగా తెలుగు, ఆంగ్లమాధ్యమాలు నిర్వహించేటట్లు కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆశావాహ దృక్పథంతో ఉన్నామని వివరించారు. సమావేశంలో ఇటీవల పదవీ విరమణ చేసిన ఏపీటీఎఫ్ సీనియర్ కార్యకర్త వి వి వరప్రసాదరావు సన్మానించారు. ఏపీటీయఫ్ సంఘ అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జి.ఉమారాజ్, పీయంసి చైర్పర్సన్ వి.కళ, ఏపీటీయఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు యం. మదన్ మోహన్, యస్ వి. అనిల్ కుమార్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు జి.భీమా రావు, డి రామ్మోహన్, చావలి శ్రీనివాస్, బి.ఢిల్లీశ్వర రావు,కె. గోపీ కృష్ణ, యస్ చాణక్య, జి.రాజేష్, పి. తిరుమల రావు మందస ఎపిటియఫ్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి యస్. కిరణ్ కుమార్, కె. సుందర రావు, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు బి సుభాష్ బాబు, మందస మండల కార్యవర్గ సభ్యులు డి.చంద్రశేఖర్, యన్.కరుణాకర్,కె. జగ దీశ్వరరావు, బి.మురళీ మోహన్, సుశాంత్ కుమార్ రౌలో, డి. వైకుంఠ రావు,యన్. ఢిల్లీశ్వరరావు, బి.బైరాగి, కె. చిరంజీవి, డి.మోహనరావు, టి.ఉదయశ్రీ, పి. శ్యామల గౌరి, కె.పాపారావు, పి.తాతా రావు, యస్ గణేశ్వర రావు మరియు స్థానిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యం. చక్రధర్, యల్. సాంబమూర్తి, కోదండ రావు మరియు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, జూన్ 24(వార్త):** పలాస, బ్రాహ్మణ తర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో దృష్ట్యా విద్యుత్ అత్యవసర మరమ్మత్తుల పనులు చేయనున్నందున మంగళవారం ఉదయం పది గంటల నుంచి 11:30 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివస్తున్నామని ఈఈ జి.ప్రసాద్ తెలిపారు. శాసనం, మొగిలిపాడు, కే.టీ రోడ్డు, అన్నపూర్ణ ఆశ్రమం వీధి ఏరియా, కంచర వీధి, పెద్ద వీధి శ్రీనివాస నగర్, ఉదయపురం, సీతారాంనగర్, వాసుదేవ పేట , హడ్కో కాలనీ, శివాజీ నగర్ , సూదికొండ, లేబర్ కాలనీ, వివేకానంద కాలనీ, గాంధీనగర్, న్యూ కాలనీ, ఫిష్ మార్కెట్ ఏరియా, తిలక్ నగర్, ఎస్.బి.ఎస్.వై.ఏం. డిగ్రీ కాలేజ్ రోడ్ , జెడ్ పి హై స్కూల్ రోడ్, పల్లి వీధి, శారద నగర్‌లో సరఫరా ఉండదన్నారు. అలాగే బ్రాహ్మణ తర్ల నుంచి టెక్కలిపట్నం, గంగువాడ, ఈదురపల్లి, కేదారిపురం, పెదంచల, చినంచల, బంటుకొత్తూరు, వెంకటాపురము, వీరభద్ర పురం, అమలకుడియా, కేసుపురం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నియోజకవర్గ అభివృద్ధే.. నా ధ్యేయం

***గత ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడింది * వైసీపీ నేతలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే పద్ధతి తప్పుతా * ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, జూన్ 24 (వార్త):** ఆమదాలవలస నియోజవర్గం అభివృద్ధికి కృషి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆదివారం రాత్రి రోడ్ షో నిర్వహించి అనంతరం కృష్ణాపురం జంక్షన్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా పరిష్కరిస్తానన్నారు. ఎన్నడూ లేని విధంగా తనను ఇంత మెజార్టీ ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గత వైకాపా పాలనలో అభివృద్ధి, సంక్షేమం కుంటూ పడిందని అన్నారు. గత ప్రభుత్వంలో హత్యలు, దౌర్జన్యాలు, కూల్చివేతలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉండేటప్పుడు తాగునీరు కోసం 356 కోట్లు వెచ్చిస్తే, వైసీపీ ప్రభుత్వం ఆ పనులను నిలిపివేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పులివెందుల కు వెళితే ప్రజలు పట్టించుకోలేదన్నారు. ఇక్కడున్న వైసీపీ నాయకులు పాత పద్ధతిలో రెచ్చగొట్టే విమర్శలు చేస్తే నేను కూడా పద్ధతి తప్పుతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, తమ్మినేని శ్రీనివాసరావు, సనపల ఢిల్లీ శ్వరరావు, కిల్లి సిద్ధార్థ, కిల్లి శేషు, మాజీ ఎమ్మెల్సీ పీ విశ్వప్రసాద్, ఆనేపు రామకృష్ణ, కూన అమ్మాజీ, బుడుమూరు సీతారాం, బెండి రాము, హనుమంతు బాలకృష్ణ, తాంద్ర హరి, ఎన్ని శ్రీదేవి, ఎండ అప్పలనాయుడు, బొడ్డేపల్లి విజయ్ కుమార్, గొండు రమణ, శివ్వల సూర్యనారాయణ, కె.వి రాజ్యలక్ష్మి,కూన బోనాజీ రావు, కూన రాము, చిగురుపల్లి రామ్మోహన్, జనసేన ఇంచార్జ పేడాడ రామ్మోహన్రావు, బిజెపి ఇంచార్జ్ పేడాడ సూరపనాయుడు, నియోజవర్గం టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.









## మట్టి నమూనాలను పరీక్షించండి

**హిరమండలం, జూన్ 24 (వార్త):** రైతులు పంటలు పండించే మందు మట్టి నమూనాలు పరీక్షలకు పంపించాలని మండల వ్యవసాయాధికారి బి.సంధ్య సూచించారు. సోమవారం కల్లట పంచాయతీలో మట్టి నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నాటికి మండలం నుంచి 377 మట్టి నమూనా పరీక్షలు చేయాల్సి ఉందన్నారు. వీటిని విశ్లేషించి నమూనా ఫలితాలను అనుసరించి ఎరువులు వాడాలని సంబంధిత రైతులకు సూచిస్తామన్నారు. మట్టి నమూనా ఫలితాలను మరో 15 రోజుల్లో సంబంధిత రైతులకు సూచించటం జరుగుతుందని, విత్తనాలు పొలాల్లో చల్లిన తరువాత నమూనా ఫలితాలకు అనుగుణంగా ఎరువులు ఉపయోగించాలని ఆమె సూచించారు. అలాగే విత్తనాలు చల్లే ముందు తప్పక విత్తన శుద్ధి చేయాలని, దీని ద్వారా తెగుళ్ల బారినపడకుండా ఉంటుందన్నారు. కలుపు యాజమాన్యంలో పాటించాల్సిన జాగ్రత్తలు,ఎరువుల యాజమాన్యం వంటి వాటిపై రైతులకు వివరించారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



**హిరమండలం, జూన్ 24 (వార్త):**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు సూచించారు. సోమవారం గొట్ట ఎంపియుపి పాఠశాలతో పాటు పలు పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థులతో నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం నిర్వహించి విద్యార్థులు తరగతులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని వివరించాలన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు



**హిరమండలం, జూన్ 24 (వార్త):** మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపట్టినట్లు ఎస్ఎన్ మేనేజర్ సాయిరాం సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు చెందిన సభ్యులు చిన్న, మధ్య తరహా వ్యాపారాలు చేస్తున్నారని, పెద్దపెద్ద వ్యాపారాలు కూడా చేపట్టేలా ప్రోత్సహించాలన్నారు. బ్యాంక్‌ల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎల్‌సి శ్రీనివాస్, ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి, ఎంఎస్ ఒబి పి.ప్రభావతి, వెలుగు సీసీలు, సిబ్బంది ఉన్నారు.

## సీడిపేట గ్రామానికి రోడ్డు వేయండి

**గార, జూన్ 24 (వార్త):** శ్రీకూర్మం పంచాయతీ పరిధిలో సీడిపేట గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని శ్రీకాకుళం నగరానికి చెందిన కె.విజయ కుమార్ జడ్పీ సమావేశంలో నిర్వహించిన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఈ రహదారి అధ్వానంగా ఉందని, వర్షం పడితే నడిచి వెళ్లేందుకు సైతం గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామానికి సీసీ, బీటీ రోడ్డు వేయాలని కోరారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413